# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 244 | గురువారం 10. 9. 2026 | ఎడిటర్ వేములు అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00


## ఎమ్మెల్యే శంకర్‌పై కేసు నమోదు చేయాలి: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**తొలి సమయం హైదరాబాద్**

కేసీఆర్ చావుకోరిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ నాయకురాళ్లతో పోలీసులు వ్యవహరించిన తీరు గర్హనీయమన్నారు. వారిపై కేసు నమోదు చేయాలన్నారు. కేసీఆర్ ఫాంహౌస్‌పై దాడికి యత్నించిన ఎమ్మెల్యేలు, కార్యకర్తలపైనా కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వెళ్లడం వల్లనే ఆ స్థలం అపవిత్రమైందని దళితుల వల్ల కాదని అన్నారు. ఏఐ మార్ఫింగ్ ఫొటోలతో ఈ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదన కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన విలువైన సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తున్నారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంత డైవర్ట్ చేసినా ఈ ప్రభుత్వ మొద్దు పాలనకు చరమగీతం పాడుతామని హెచ్చరించారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు.

## రైల్వే విస్తరణకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

- ఏడు రద్దీ కారిడార్లలో నాలుగు లైన్లు
- 11 వేల కోట్లతో మల్టీట్రాకింగ్ పనులు
- ఐదు రాష్ట్రాల్లోని 14 జిల్లాలకు ప్రయోజనం
- తెలుగు రాష్ట్రాలకూ భారీగా లబ్ధి

4



## మా ఆదేశాలనే ధిక్కరిస్తారా.. అంత ధైర్యం ఎలా వచ్చింది?

విద్యార్థికి నోటీసుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- చర్యలు వద్దని చెప్పినా ఎలా ఇచ్చారని ప్రశ్న
- మేజిస్ట్రేట్ తీరుపై ధర్మాసనం మండిపాటు
- జిల్లా అధికారుల నుంచి వివరణ కోరనున్న కోర్టు

నోటీసును వెనక్కి తీసుకున్నట్లు వెల్లడి

4



# కుట్రదారులెవరైనా వదిలిపెట్టం!

## వరుస ఘటనలపై సమగ్ర విచారణ



దోషులపై క్రిమినల్ కేసులు ■ స్పీకర్‌కు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ప్రజా సమస్యలపై చర్చను అడ్డుకున్నారని ఆరోపణ

### అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

శాసనసభ వర్షాకాల సమావేశాల ప్రారంభంలో చోటుచేసుకున్న కుట్రపూరిత సంఘటనలను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని సభా నాయకుడు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఉదంతంలో భాగస్వాములైన బాధ్యులందరిపై సమగ్ర విచారణ జరిపించి, క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఆయన ప్రకటించారు. సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని ఉద్దేశించి దుర్భాషలాడటం, దళితులు నడిచిన నేలను శుద్ధి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం శాసనసభలో జరిగిన సుదీర్ఘ చర్చకు సీఎం సమాధానమిచ్చారు.

**తొలి సమయం హైదరాబాద్**

శాసనసభ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనల వెనుక కుట్ర ఉందని, అందుకు బాధ్యులైన వారందరిపై సమగ్ర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దర్యాప్తులో దోషులుగా తేలిన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని స్పష్టం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ఈ అంశాలపై బుధవారం శాసనసభలో జరిగిన సుదీర్ఘ చర్చకు సభా నాయకుడిగా సీఎం సమాధానమిచ్చారు. స్పీకర్‌కు ప్రభుత్వం, శాసనసభ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. జరిగిన ఘటనలతో మానసిక ధైర్యం కోల్పోవద్దని స్పీకర్‌ను కోరారు. సభాపతి మనసును గాయపరిచిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

మిగతా 2 లో

## దళితులు నడిచిన నేలను శుద్ధి చేస్తారా?

- ఎర్రవల్లి ఘటనపై సీఎం రేవంత్ ఆగ్రహం
- డప్పులతో నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు
- శుద్ధీకరణ చేయడం అమానవీయమని మండిపాటు
- ఫామ్‌హౌస్ వేదికగా కుట్రలు రచించారని ఆరోపణ
- ప్రజాస్వామ్య వ్యవస్థనే అవమానించారన్న సీఎం

2



## భారాస సభ్యుల సస్పెన్షన్

- 22 మందిపై స్పీకర్ చర్యలు
- సెషన్ ముగిసే వరకు అమల్లో ఉంటుందని వెల్లడి
- మహిళా ఎమ్మెల్యేలతో అనుచితంగా వ్యవహరించిన పోలీసులపై చర్య.. సీఎం క్షమాపణకు భారాస సభ్యుల డిమాండ్
- ప్లకార్డులు చేతబట్టి పోడియం ముందు ఆందోళన

**తొలి సమయం హైదరాబాద్**

, హైదరాబాద్: శాసనసభలో బుధవారం ప్లకార్డులతో పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారని హరీశ్‌రావు, కేటీఆర్ సహా భారాస శాసనసభ్యులు 22 మందిని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సస్పెండ్ చేశారు. ప్రస్తుత సెషన్ ముగిసే వరకు ఇది అమల్లో ఉంటుందని ప్రకటించారు. మహిళా శాసనసభ్యులపై అనుచిత ప్రవర్తనకు పాల్పడిన పోలీసులపై, కేసీఆర్‌పై దారుణమైన వ్యాఖ్యలు చేసిన సభ్యుడు వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలనే ప్లకార్డులు చేతపట్టి, నల్ల బ్యాడ్జీలు ధరించి భారాస సభ్యులు ఉదయం సభలోకి వచ్చారు. ఆరంభంలోనే పోడియం వద్దకు చేరుకున్నారు. మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఇచ్చిన వాయిదా తీర్మానంపై వెంటనే చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేస్తూ, సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. భారాస ప్రస్తావించాల్సిన అంశాలను స్పీకర్‌కు సరైన రూపంలో ఇవ్వాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రస్తావించే అంశాలను రాతపూర్వకంగా ఇస్తే అవకాశం ఇస్తానని స్పీకర్ కూడా చెప్పారు. మంత్రులుగా చేసిన వాళ్లు తన ముందు నిల్చొని నినాదాలు చేయడం సబబు కాదన్నారు. వెళ్లి కూర్చోవాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సీతక్కలు భారాస సభ్యుల తీరును విమర్శించారు. భారాస సభ్యులు



మాత్రం నినాదాలు కొనసాగిస్తూ నిరసనను కొనసాగించారు. ప్లకార్డులను స్పీకర్‌వైపు, సభ్యుల వైపు ప్రదర్శించారు. హరీశ్‌రావు, సబితారెడ్డి, తలసాని.. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. నిరసనలు, నినాదాలు కొనసాగడంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారని వారిని సస్పెండ్ చేయాలని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మి, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సంజయ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, కేపీ వివేకానందలను సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. హరీశ్‌రావు నిరసనను తెలియజేస్తూ మా గొంతులు నొక్కి మీరే సభను నడిపించుకుంటారా అని ప్రశ్నించారు.



## మహిళా ఎమ్మెల్యేలను తోసింది సొంత నేతలే!

- వీడియోలు విడుదల చేసిన మంత్రి సీతక్క
- గంగుల, సుధీర్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- సబిత, సునీత, కోవ లక్ష్మిని నెట్టేశారని వ్యాఖ్య

## కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై కేసు

2

- మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుతో నమోదు
- అసెంబ్లీ గేటు వద్ద ఘటనపై పోలీసుల చర్య
- సీసీటీవీ, వీడియోల పరిశీలనకు విజ్ఞప్తి
- సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో దర్యాప్తు



## మా ఎమ్మెల్యేలపై దాడి.. మాపైనే కేసులా?

- గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- పోలీసుల తీరుపై ఆధారాలు ఇచ్చామన్న కేటీఆర్
- సబిత, సునీత ఘటనలను వివరించిన నేతలు
- హామీల అమల్లో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపణ
- రాష్ట్ర పరిస్థితులపై జోక్యం చేసుకోవాలని వినతి



## అసెంబ్లీ ముగిసేంత వరకు బీఆర్ఎస్ ఆందోళనలు

ఇ·హైదరాబాద్: అసెంబ్లీ నుంచి సస్పెన్షన్‌కు గురైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బుధవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు మధ్యాహ్న భోజన సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేంత వరకు అనుసరించాల్సిన రాజకీయ, పోరాట వ్యూహంపై శాసనసభా పక్షం సభ్యులతో వారు చర్చించారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై సమాధానం చెప్పేలా అసెంబ్లీ వేదికగా కొనసాగించిన పోరాటాన్ని ఇక సభ వెలుపల కూడా విస్తరించాలని నేతలు అభిప్రాయపడినట్లు తెలిసింది. గురువారం ఉదయం కేటీఆర్ నివాసంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా అల్పాహార భేటీ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రానున్న మూడు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి కొనసాగించేలా కార్యాచరణ రూపొందించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. మరోవైపు తెలంగాణ భవన్‌లో మాక్ అసెంబ్లీ నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను చర్చించాలని బీఆర్ఎస్ యోచిస్తోంది.



అసెంబ్లీలో చర్చకు నోచుకోని 22ఏ అంశంతోపాటు పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను మాక్ అసెంబ్లీ వేదికగా ప్రస్తావించాలని భావిస్తోంది. ఆయా అంశాలను కేవలం తెలంగాణ భవన్‌కే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలోనూ ఆందోళనలు, నిరసనలు చేపట్టాలని పార్టీ నేతలు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రభుత్వం ఇచ్?చన హామీలు, వాటి అమలు తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాలను రూపొందించనున్నారు. పోలీసులు వ్యవహరించిన తీరుపై ఫిర్యాదు చేసేందుకు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల ప్రతినిధి బృందం గురువారం ఢిల్లీ వెళ్లనుంది.



## భారతరత్నకు 'సర్' కష్టాలు

- ఒక్క అక్షరం తేడాతో చిక్కులు!
- పాత, కొత్త ఓటరు జాబితాల్లో పేరు సరిపోలలేదని సమాచారం
- ఈసీ నోటీసులు పంపినట్లు ప్రచారం
- నోటీసులేవీ అందలేదన్న రావు ప్రతినిధి
- గతంలో పద్మశ్రీ హాజబ్బకూ ఇదే సమస్య

## వెంకటాపురం గ్రామంలో వినాయక నిమజ్జన జాగ్రత్తలపై ఎస్సై హిమబిందు అవగాహన



**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 9**

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎస్సై హిమబిందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు డిజె సౌండ్ విషయంలో నిబంధనలు ట్రాఫిక్ నియమాలు యువత ఎలాంటి గొడవలకు దూరంగా ఉండాలి అనే విషయాలపై గ్రామస్తులకు యువతకు సూచనలు చేశారు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం వేడుకలు జరుపుకోవాలని పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ వేడుకలు.

### పాల్వంచలో జెండా ఆవిష్కరణ.




**తొలి సమయం, పాల్వంచ; సెప్టెంబర్, 09:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండల అధ్యక్షుడు జరుపుల పరమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సేవాలాల్ సేన జిల్లా ఇన్‌చార్జి గుగులోత్ చందర్ నాయక్, యువ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ భరత్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆవిర్భవించిన 12 ఏళ్ల కాలంలో బంజారా, గిరిజనుల సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేపట్టి విజయాలు సాధించిందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా సాధించడం, 10 శాతం రిజర్వేషన్ సాధన, సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా కృషి చేయడం వంటి విజయాలను సాధించామని తెలిపారు.అలాగే 'పోడుకు తోడు' పాదయాత్ర ద్వారా గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించేందుకు కృషి చేయడంతో పాటు ఏజెన్సీ డీఎస్సీ ద్వారా వందలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించడంలో సేవాలాల్ సేన కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో గిరిజన జాతి ఎదుర్కొనే సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా యువ సేన ప్రధాన కార్యదర్శి అంగోత్ సురేష్ నాయక్, రాష్ట్ర నాయకులు ఇస్లావత్ రాందాస్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి అజ్మీరా యోగి నాయక్, సోషల్ మీడియా ప్రతినిధి వినోద్ నాయక్‌తో పాటు నాయకులు, యువత, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కోరం కనకయ్య.

### ఘనంగా ఎమ్మెల్యే 65వ జన్మదిన వేడుకలు.

### డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్.



**తొలి సమయం, కామేపల్లి.,సెప్టెంబర్, 09.**

కామేపల్లి, ఇల్లందు ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య 65వ జన్మదిన వేడుకలను మంగళవారం కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు, షేక్ ఫతే మహమ్మద్ తదితరులు పాల్గొని భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కోరం కనకయ్య కృషి చేస్తున్నారని అన్నారు. ఇల్లందు నియోజకవర్గంతో పాటు కామేపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అర్హులైన వారికి ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. 2014లో ఎమ్మెల్యేగా, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్‌గా, 2023లో తిరిగి ఎమ్మెల్యేగా, ప్రస్తుతం శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా కోరం కనకయ్య అంచలంచెలుగా ఎదిగారని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, తోటకూరి శివయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సంత వ్యాపారులు, బేరగాళ్లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 22వ వార్డులో ఘనంగా వనమహోత్సవం.

### కొర్లపాటి శివకిరణ్.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 09:**

ఇల్లందు, 22వ వార్డులో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్డులోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, ఆలేటి చిన్ని, ఆర్.పి. మమత, టి.ఎం.సి. నాగయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్, శానిటేషన్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సర్.. ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నది!

- చిన్న చిన్న తేడాలే, ఐనా దాదాపు ఒక కోటి ఓటర్లకు నోటీసులు!
- సిబ్బందికి "సర్" పై సమగ్రమైన అవగాహన కల్పించని ఈసీ.
- అర్హులైనవారి ఓటు గల్లంతు కాకుండా చూసే బాధ్యత ఈసీదే.

**తొలి సమయం తొర్రూరు, సెప్టెంబర్ 09**

"సర్" ప్రక్రియలో ఇంతకు ముందే సబ్మిట్ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి పలు రకాల తేడాలను గుర్తించిన ఈసీ దాదాపు ఒక కోటి ఓటర్లకు నోటీసులు జారీ చేయడంతో వారంతా తమ ఓటు గల్లంతు అవుతుందేమోనని భయాందోళనలకు గురవుతున్నందున అర్హులైన వారి ఓటు పోకుండా చూసే బాధ్యత ఎలక్షన్ కమీషన్ దేనని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. గత మూడు రోజులుగా ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో చూసి గ్రహించిన పరిస్థితిని బుధవారం నాడు పాలకుర్తి నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారి వక్కాల శ్యాంసుందర్ గారిని వారి ఆఫీసులో కలిసి "సర్" ప్రక్రియలో తలెత్తిన పలు సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించి ప్రజల ఆందోళనలను దూరం చేసి వారికి భరోసాను కల్పించాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం దొనికెన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంతో "సర్" ప్రక్రియ రాష్ట్రంలో సజావుగా జరగడంలేదని, సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందికి గానీ అధికార యంత్రాంగానికి గానీ ఈ అంశంపై సమగ్రమైన పూర్తి సమాచారంతో అవగాహన కల్పించకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని దొనికెన విమర్శించారు. "సర్" పై అవగాహన లేకపోవడంతో బాధ్యులైన సంబంధిత సిబ్బంది ప్రజలకు సరియైన విధంగా సహకరించలేదని, దీంతో వారు తమ ఎన్యూమరేషన్ ఫారాలను "సర్" ఉద్దేశాలకు అనుకూలంగా నింపలేకపోయారని, ఫలితంగా 2002తో ట్యాలీ జరగలేదనే కారణంతో దాదాపు 65 లక్షల వరకు అన్ మ్యాపింగ్ నోటీసులు మరియు దరఖాస్తుదారుని పేరు లేదా తండ్రి పేరులో వ్యత్యాసం ఉన్నదనే కారణంగా దాదాపు 35 లక్షల వరకు అనామలీస్ నోటీసులు జారీ చేయవలసి వచ్చిందని దొనికెన తెలిపారు.



ఇంగ్లీషు నుండి తెలుగులోకి గానీ తెలుగు నుండి ఇంగ్లీషులోకి గానీ మార్చే సందర్భంలో సాంకేతిక పరంగా కలిగిన చిన్న చిన్న తేడాలకు కూడా నోటీసులు ఇవ్వడం శోచనీయమని దొనికెన వాపోయారు. ప్రజలను ఇబ్బందులపాలు చేయడానికి ఈసీ ఇంత పెద్ద ఎత్తున నోటీసులు జారీ చేయడమే కాకుండా వాటి క్లియరెన్స్ కోసం సంబంధిత అధికారులకు చూపెట్టాలని సూచించిన రుజువులు ఆధారాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాల విషయంలో కూడా స్పష్టత ఇవ్వలేదని దొనికెన విమర్శించారు. నోటీసుల వెనుక సూచించిన 1.ఏదైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే ఉద్యోగికి లేదా పింఛనుదారునికి సంబంధించిన ధృవీకరణ పత్రం, 2.తేదీ 01-07-1987కు ముందు ప్రభుత్వ లేదా సేవా సంస్థలు జారీ చేసిన గుర్తింపు కార్డు, 3.జనన ధృవీకరణ పత్రం, 4.పాస్ పోర్ట్, 5.విద్యార్హత ధృవీకరణ పత్రం, 6.నివాస ధృవీకరణ పత్రం, 7.అటవీ హక్కుల ధృవీకరణ పత్రం, 8.కుల ధృవీకరణ పత్రం, 9.జాతీయ పౌర పట్టిక, 10.కుటుంబ రిజిస్టర్, 11.ప్రభుత్వ భూమి లేదా ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం, 12.ఆధార్ కోసం తేదీ 09-09-2025, లేఖ నం.23/2025 ఈఆర్ఎస్ జారీ చేసిన కమీషన్ ఆదేశాలు, 13.తేదీ 01-07-2025 నాటి బీహార్ "సర్" యొక్క సారాంశం.. లాంటి ధృవీకరణ పత్రాలను ఆధారాలుగా అప్లోడ్ చేయాలని కోరిన ఈసీ, ఈ 13 పత్రాలు సమర్పించాలా? లేక ఎన్ని పత్రాలు సమర్పించాలి? అనే విషయంలో కూడా స్పష్టత ఇవ్వలేదని దొనికెన అన్నారు. పైగా వీటిలో చాలా ధృవీకరణ పత్రాల గురించి దాదాపు చాలా మందికి తెలియదని, జాతీయ పౌర పట్టిక ఎలా ఉంటుంది? కుటుంబ రిజిస్టర్ అంటే ఏమిటి? అటవీ హక్కుల పత్రం ఎవరికి ఇస్తారు? అసలు బీహార్ "సర్" తో సంబంధం ఏమిటి? లాంటి వాటి గురించే కాకుండా 1వ, 2వ, 12వ నిబంధనలపై ప్రజలకు గానీ సిబ్బందికి గానీ ఒక క్లారిటీ లేదని, కొందరు పాస్ పోర్ట్ ను జతపరచడానికి ఇష్టపడడం లేదని దొనికెన తెలిపారు. ఇలాంటి అయోమయ పరిస్థితిలో ప్రజలు సర్టిఫికేట్ల కోసం మీసేవ కేంద్రాల చుట్టూ, ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ, జిరాక్స్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ సమయాన్ని ధనాన్ని శ్రమను వృధా చేసుకుంటూ అవస్థలు పడుతున్నారని దొనికెన వాపోయారు. ఇక ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి వాటిని యాప్ పరిగణనలోకి తీసుకోవడం లేదని, అంతో ఇంతో అవగాహన ఉన్న 3వ, 5వ, 6వ, 8వ కాలమ్స్ లోని సర్టిఫికేట్లు కొంత మందికి ఉన్నా అవి అందుబాటులో ఉండవచ్చు లేకపోవచ్చు లేదా టైంకు దొరక్క పోవచ్చునని, ఇలాంటి అత్యవసర స్థితుల్లో వాటిని సమకూర్చుకోవడం కోసం సంబంధిత ఆఫీసులకు వెళితే ఇదే అదును అనుకొని సర్టిఫికేట్లు జారీ చేసే వారు చేతివాటం ప్రదర్శించవచ్చునని, తీరా ఏదో విధంగా అష్ట కష్టాలు పడి ఏదో ఒక సర్టిఫికేట్ తెచ్చి ఇస్తే, ఇది సరిపోదు ఇంకొకటి తేవాలని సిబ్బంది ఒప్పుకోవడం లేదని దొనికెన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలక్షన్ కమీషన్ విచక్షణతో వ్యవహరించి ఈ సమస్యను వీలైనంత త్వరగా ప్రజలకు ఇబ్బందులు కలుగని విధంగా పరిష్కరించాలని, అవసరమైతే ఈ విషయంలో పూర్తి అవగాహన కలిగిన మరికొంత మంది సిబ్బందిని ఇంకొన్ని ఎక్కువ కౌంటర్లను పెంచాలని దొనికెన కుమారస్వామి డిమాండ్ చేశారు.

# గణపతి ఉత్సవాలకు పకడ్బందీ భద్రతా చర్యలు

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.**

**నెలవారీ నేర సమీక్షలో ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.**

**తొలి సమయం, ఇల్లందు,సెప్టెంబర్, 09.**






భద్రాద్రి కొత్తగూడెం, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు నిర్వహించి నిబంధనలు, భద్రతా సూచనలు వివరించాలని తెలిపారు. శోభాయాత్రల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుకు ప్రాధాన్యతనిస్తూ నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తులో జాప్యం చేయరాదని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కేసుల దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును సమీక్షిస్తూ, ప్రాపర్టీ కేసుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించి చోరీ సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, మోసాల్లో నగదు కోల్పోయిన బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రంక్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్నారనే అనుమానంతో బీఆర్ఎస్ సర్పంచుల అరెస్ట్.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 09:**

ఇల్లందు, హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు వెళ్తున్నారనే అనుమానంతో ఇల్లందు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ సర్పంచులను పోలీసులు బుధవారం ఉదయం అరెస్ట్ చేశారు. ఉదయం సుమారు 6 గంటల సమయంలో కుంజ సుకనయ్య , సుదిమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్, ఎట్టి రమణ , మామిడి గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్, ఏపే శంకర్, చల్లసముద్రం గ్రామ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో జరిగే బీఆర్ఎస్ ధర్నాకు వారు వెళ్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అనంతరం సుమారు 12 గంటల సమయంలో వారిని పోలీసులు విడుదల చేశారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనే హక్కును అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు.హైదరాబాద్ ధర్నాకు వెళు_న్నారనే అనుమానంతో బీఆర్ఎస్ సర్పంచుల అరెస్ట్ఇల్లందు: హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు వెళ్తున్నారనే అనుమానంతో ఇల్లందు మండలానికి చెందిన




పలువురు బీఆర్ఎస్ సర్పంచులను పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు.ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఎట్టి రమణ, మాయమడిగుండాల గ్రామపంచాయతీ సర్పంచ్, కుంజాసు గుణయ్య, శ్రీమల్లా సర్పంచ్, వ్యాపా శంకర్, చల్లసం గ్రామ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.హైదరాబాద్‌లో జరిగే బీఆర్ఎస్ ధర్నాకు వారు వెళ్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే పోలీసులు అరెస్ట్



చేసినట్లు తెలుస్తోంది. అనంతరం సుమారు 11 గంటల సమయంలో వారిని పోలీసులు విడుదల చేశారు.ఈ అరెస్టులపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనే హక్కును అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు.

# రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంతో పెరుగుతున్న భూ వివాదాలు

- పోలీస్--రెవిన్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో సమస్యలు ముదురుతున్నాయని ఆరోపణ
- 'ప్రాణాలు పోయేంత వరకు స్పందించరా?' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన బానోత్ మంగమ్మ

**తొలిసమయం, కొత్తగూడెం, సెప్టెంబర్ 9**

: భూ వివాదాల పరిష్కారంలో రెవిన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పోలీస్--రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో సమస్యలు మరింత జటిలమవుతున్నాయని బానోత్ మంగమ్మ ఆరోపించారు. తనకు సంబంధించిన భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సకాలంలో స్పందించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తన భూమికి సంబంధించిన హక్కులపై కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, పోలీస్ రక్షణ కూడా పొందినప్పటికీ వేధింపులు కొనసాగుతున్నాయని మంగమ్మ పేర్కొన్నారు. తనపై దాడులు చేసి, తిరిగి తనపైనే కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదని వాపోయారు. భూముల విషయంలో వివాదాలు తలెత్తినప్పుడు రెవిన్యూ అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను స్పష్టం చేయాల్సి ఉన్నప్పటికీ, తమ సమస్యను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించకపోవడంతో వివాదాలు తీవ్రరూపం దాల్చుతున్నాయని ఆమె అన్నారు. మరోవైపు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నప్పటికీ రెవిన్యూ రికార్డులు, భూ హక్కుల అంశాలపై స్పష్టత లేకపోవడం సమస్య పరిష్కారానికి ఆటంకంగా మారుతోందని పేర్కొన్నారు."ప్రాణాలు పోయేంత వరకు అధికారులు స్పందించరా? ముందే సమస్యను పరిష్కరించి మాకు రక్షణ కల్పించాలి. భూమి కోసం ప్రతిరోజూ భయంతో జీవించాల్సి వస్తోంది" అని బానోత్ మంగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. చుంచుపల్లి మండలం 27/2ఆ, 128/2ఆ, 128/3అ సర్వే పరిధిలోని తన స్థలం హద్దులను పోలీస్ అధికారుల సమక్షంలో సర్వే చేసి లొకేషన్ స్కెచ్ తయారు చేసి తమ భూమి కబ్జా అవ్వకుండా కాపాడాలని ఆమె విన్నవించారు. భూ వివాదాలపై సంబంధిత రెవిన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో విచారణ జరిపి వాస్తవాలను



వెలికితీయాలని, తనకు రక్షణ కల్పించడంతో పాటు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన చిన్నారులు.





**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 09:**
ఇల్లందు, పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తూ ఇల్లందు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీరన్న--భవాని దంపతుల కుమార్తె విష్మిత, కుమారుడు విష్మిత్ మొక్కలు నాటారు. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి ప్రకృతిపై తమకున్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో ముందుండాలని, మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడిన వారవుతామని పేర్కొన్నారు. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం ఆనందంగా ఉందని తెలిపారు.

## అల్లం సాయికుమార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

- **బిజెపి నాయకుడు అల్లం సాయికుమార్ సేవలు చిరస్మరణీయం**
- **జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**





**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 09:**
దంతాలపల్లి మండల కేంద్రంలోని అల్లం గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ నాయకుడు కీ.శే. అల్లం సాయికుమార్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బిజెపి పార్టీ బలోపేతం కోసం అల్లం సాయికుమార్ ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు విగ్రహం ఏర్పాటు చేసి పార్కును నిర్మించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్నేని ధర్మారావు, మానుకోట మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్,లింగాల సుధీర్ రెడ్డి, బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అధ్యక్షులు యావ సీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి బానోత్ ప్రభాస్ నాయక్, బిజెపి నాయకులు గాదె రాంబాబు, గూగుల్ శంకర్ నాయక్ దేవిక అల్లం కుటుంబ సభ్యులు చంద్రశేఖర్, శివరాజ్, లక్ష్మణ్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాట్ల హైస్కూల్ లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**తెలంగాణ భాషా అస్తిత్వానికి ప్రతీక కాళోజీ...హెచ్ఎం కొమ్మవరపు కృష్ణయ్య**





**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 09:**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కృష్ణయ్య మాట్లాడుతూ – పుట్టుక నీదీ, చావు నీదీ, బతుకంతా దేశానిది అంటూ బతికిన ప్రజాకవి కాళోజీ జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం వ్యతిరేక ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో కాళోజీ పాల్గొన్నారని గుర్తు చేశారు. బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష మనదని చాటిన గొప్ప కవి కాళోజీ అని, పరాయి భాష మోజులో పడి మన మాతృభాషను నిర్లక్ష్యం చేసేవారిని తన కవిత్వంతో తూర్పారబట్టారని అన్నారు. ఎక్కడికి వెళ్లినా మన భాష గొప్పతనాన్ని నిలబెట్టాలని, తెలుగు భాష వస్తే అన్ని సబ్జెక్టుల్లో జ్ఞానం పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, బాలకవి సమ్మేళనం, క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, యాకస్వామి, ఉమామహేశ్వరి, మాధవి, రిషిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఎస్సై హిమబిందువుకు ఫిర్యాదు

**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 9**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరణాన్ని కోరడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై ఈరోజు శ్రీరంగాపురం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లోఎస్సై హిమబిందు కి ఫిర్యాదు చేయడం జరిగినది. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై బహిరంగంగా మరణాన్ని కోరుతూ హామీ చేయడానికి ప్రేరేపించేలా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ కె శంకరయ్య తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు పేర్లు వెల్లడించని ఇతర కుట్ర దారులపై భారతీయ అన్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) 2023 లోని సెక్షన్లు 196 351(3) 352, 353, మరియు 61 కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలనికొరుతు ఈరోజు 09/09/2026రోజు పిర్యాదు చేయడం జరిగింది. తెలంగాణలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన భారత రాష్ట్ర సమితి (బి ఆర్ఎస్) లో, ప్రజాశాంతి శాంతి భద్రతలు మరియు మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్ష నేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యక్తిగత భద్రతపై రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ప్రతిపక్ష నేతకు బెదిరింపులు, హింసకు ప్రేరేపించే చర్యల నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సెప్టెంబర్/ 8/2026 న




షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్య చేసిన వ్యాఖ్యలు =ఎ తెలుగు ద్వారా విస్తృతంగా ప్రసారం కావడంతో పాటు సోషల్ మీడియాలో కూడా ప్రచారంలో ఉన్నాయి. శ్రీ కేసీఆర్ నివాసం వెలుపల వెయ్యి డబ్బులతో ర్యాలీ ఎందుకు నిర్వహిస్తున్నారని ఆయనను ప్రశ్నించగా ,ఆయన తెలుగులో కెసిఆర్ ఈ రాష్ట్రానికి పట్టిన పీడ అందుకే అతని చావు కోరుకుంటున్నాం అందుకే వెయ్యి డప్పులతో ర్యాలీ చేస్తున్నాం అనీ సమాధానమిచ్చారు. ఇలాంటి వ్యాఖ్యలు బి.ఎన్.ఎస్ 2023 కింద నేరపురితమైనవి,ఎన్నికైన ప్రజాప్రతినిధి ఒక రాజకీయ నాయకుడి మరణాన్ని బహిరంగంగా కోరడం దానికి ముఖ్యమంత్రి కూడా మద్దతుగా సారూప్యంగా వ్యాఖ్యలు చేయడం కేసీఆర్ జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కి అలాగే తెలంగాణలో ప్రజాశాంతి మరియు శాంతి భద్రతలకు తీవ్రమైన తక్షణ ముప్పుగా ఉంటుంది, కావున పై వ్యక్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్య పై పై కఠినమైన చర్య తీసుకోవాలని కోరుకుంటూన్నాము. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి,, సింగల్ విండో అధ్యక్షులు జగనాదం నాయుడు,, మండల నాయకులు పృథ్వీరాజు,, సోషల్ మీడియా మండల కన్వీనర్ పర్వతాలు,,కంబలపురం బిఆర్ఎస్ సర్పంచ్ విజయకుమార్ రెడ్డి,, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆనంద్ రాజు,, మాజీ రైతుబంధు అధ్యక్షుడు గౌడ నాయక్,, వెంకటేశ్వర రెడ్డి,, నగరాల మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, తాటిపాముల మాజీ సర్పంచ్ సత్యనారాయణ యాదవ్,, మాజీ సర్పంచ్ బక్కన్న,, మాజీ ఉప సర్పంచ్ శివసాగర్,,పాల రాజు, బిఆర్ఎస్ నాయకులు ఎండి షఫీ,, ఎస్ శ్రీనివాసులు,, ఎర్ర కృష్ణయ్య,, శ్రీనివాస్ గౌడ్,, శ్రీ విష్ణుసాగర్,, మార్కెట్ మాజీ డైరెక్టర్ జలీల్,, కో ఆప్షన్ మెంబర్ మాజీ ఆరిఫ్,, సయ్యద్ నుస్రత్,,నాయకులు సంపత్ నాయుడు,, జి వెంకటేష్,, బోయ బాలయ్య,, బోయ జయన్న,, బొల్లెదుల కృష్ణ,, ఆనంద్ రెడ్డి,, గట్టయ్య,, గుంటి తిరుపతయ్య,, ఎల్ల స్వామి, సిరాజుద్దీన్,,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు.

**రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీలకు ఎంపిక**

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్) సెప్టెంబర్ 9:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ ఆవరణలో బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో కేసముద్రం పట్టణంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు."సముద్రాల సంరక్షణ -- పునరుద్ధీకరణ" అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ డ్రామా న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు



ఎంతో దోహదపడతాయని అన్నారు. సముద్రాల సంరక్షణ నేటి ప్రపంచానికి అత్యంత అవసరమైన అంశమని,విద్యార్థులు సందేశాత్మకంగా ప్రదర్శించిన డ్రామా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. డ్రామాలో పాల్గొన్న విద్యార్థులు నలమాస లాస్య,రాంపల్లి రఘువీర్,బానోతు హిమబిందు,గోవిందు వరుణ్,పింగిలి భవిష్య, పోలపల్లి ఆద్విక, పోలపల్లి తిలక్, చీర నందన్, బొల్లోజు శ్రీహరి తేజ, చేతి ఆశ్రయ జాయ్ లను, అలాగే గైడ్ టీచర్ మేకల విష్ణును కరస్పాండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ఫలితాలు సాధించి మహబూబాబాద్ జిల్లాకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గూడూరు ఆసుపత్రికి నాలుగు అంబులెన్స్లు

**మారుమూల గ్రామాల ప్రజలకు**

**అత్యవసర వైద్య సేవల్లో ఊరట**

**తొలి సమయం/ కొత్తగూడ (మహబూబాబాద్ ) 09 సెప్టెంబర్ 2026**
గూడూరు మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవల్లో మరింత భరోసా కల్పించేలా నాలుగు అత్యాధునిక అంబులెన్స్లు అందుబాటులోకి వచ్చాయి. గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు కోటి రూపాయల విలువైన నాలుగు అంబులెన్స్లను జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ చొరవతో ఈ అంబులెన్స్లు సమకూరాయి. ప్రభుత్వ సాయం కోసం మాత్రమే ఎదురుచూడకుండా కార్పొరేట్ సామాజిక బాధ్యత జూ= కార్యక్రమాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ --- ాచీ+జ యాజమాన్యాన్ని సంప్రదించినట్లు తెలిపారు. హుస్సేన్ నాయక్ విజ్ఞప్తికి స్పందించిన ాచీ+జ సంస్థ... సుమారు కోటి రూపాయల విలువైన నాలుగు అత్యాధునిక అంబులెన్స్లను



అందించినట్లు పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి అండగా నిలిచిన **ONGC** యాజమాన్యానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు మండలంలోని మారుమూల గ్రామాల్లో అత్యవసర వైద్య పరిస్థితులు ఎదురైనప్పుడు... బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్లు ఎంతో ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్న గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అత్యవసర సమయంలో ఈ అంబులెన్స్ సేవలు ప్రాణాలను



కాపాడే కీలక వాహనాలుగా నిలవనున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్లను అందుబాటులో ఉంచుతున్నామని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు గూడూరు పరిధిలో ప్రజల అవసరాల కోసం సుమారు 20 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**గూడూరులో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం**

**తొలి సమయం/కొత్తగూడ ( మహబూబాబాద్) 09 సెప్టెంబర్ 2026**
పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు. బుధవారం గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెంలో అయినవోలు శ్రీధర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి, జిల్లా



మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం.డి. రసూల్, గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు చీరబోయిన కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరాల సురేందర్, షాజహాన్, రాజేష్, పంజరబోయిన శ్రీను పాల్గొన్నారు.



## మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్),సెప్టెంబర్ 9:**
మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేసముద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద మిల్లర్లు ఆందోళన చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి సంబంధిత అధికారులకు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం, అధికారులు మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని వారు కోరారు.

## తెలంగాణకు రండి: ఫిలిప్పీన్స్ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ ఆహ్వానం

తెలంగాణను ప్రపంచ పెట్టుబడులు, వ్యవసాయ వాణిజ్యం, పారిశ్రామిక అవకాశాలకు ప్రధాన గమ్యస్థానంగా నిలిపే లక్ష్యంతో 2026 డిసెంబర్లో హైదరాబాద్లో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక తెలంగాణ రైజింగ్ సమ్మిట్కు హాజరుకావాలని ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి.టియు లారెల్ జూనియర్ను మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ఆహ్వానించారు. న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శితో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత, ఉత్పాదక సామర్థ్యం, ఎగుమతి అవకాశాలను ఆయనకు వివరించడంతోపాటు తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లక్ష్యాలు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్కు బియ్యం ఎగుమతులను భారీగా పెంచడం, ఇరు ప్రాంతాల మధ్య వ్యవసాయ వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించడం, దీర్ఘకాలిక వాణిజ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ నుంచి పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన మాంస ఉత్పత్తులు, అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విత్తనాల కొనుగోలుపైనా ఆసక్తి వ్యక్తం చేశారని తెలిపారు.

# బ్రిటిష్ కాలం నాటి సాహస యాత్ర

విజయ్ దేవరకొండ 'రణబాలి' టీజర్ అప్‌డేట్!



రౌడీ హీరో విజయ్ దేవరకొండ, ట్యాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించారు. సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చేలా రూపొందించిన ఈ చిత్ర టీజర్‌ను సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం 4:05 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా వెల్లడించింది. ది లెజెండ్ ఆఫ్ ది కర్సడ్ ల్యాండ్ రైజెస్ అనే క్యాప్షన్‌తో వస్తున్న ఈ అప్‌డేట్ ప్రస్తుతం నెట్టింట విశేషంగా వైరల్ అవుతోంది. 1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ కాలం నాటి వాస్తవిక చారిత్రక సంఘటనలు, అణచివేతకు వ్యతిరేకంగా సాగే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తు న్నారు. ఈ పాన్-ఇండియా చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న నటిస్తుండ గా, ప్రముఖ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టి-సిరీస్ సమర్పిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్స్ అజయ్-అతుల్ అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఈ భారీ పీరియడ్ డ్రామాను దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.

# సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఓటీటీ రిలీజ్ ఫిక్స్..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. తమిళంతో పాటు తెలుగులోనూ మంచి మార్కెట్, భారీ ఫాలోయింగ్ ఉన్న సూర్య.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తన సినిమాల పరిధిని మరింత పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలో సూర్యకు జోడీగా మమితా బైజు నటించారు. ఆగస్టులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ముఖ్యంగా కథలోని భావోద్వేగ అంశాలు, కుటుంబ అనుబంధాలను దర్శకుడు తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకున్నట్లు టాక్ వచ్చింది. 'విశ్వనాథ్ అండ్ సన్స్' థియేట్రికల్ రన్ దాదాపుగా పూర్తవుతున్న నేపథ్యంలో.. ఇప్పుడు డిజిటల్ రిలీజ్‌పై అధికారికంగా క్లారిటీ వచ్చింది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.తాజా సమాచారం ప్రకారం సెప్టెంబర్ 11 నుంచి 'విశ్వనాథ్ అండ్ సన్స్' నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. దీంతో థియేటర్లలో సినిమాను మిస్ అయిన ప్రేక్షకులతో పాటు మరోసారి కుటుంబ సమేతంగా ఈ ఎమోషనల్ డ్రామాను చూడాలనుకునే వారికి ఓటీటీ ద్వారా అవకాశం లభించనుంది. ఓటీటీ రిలీజ్ విషయంలోనూ మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా కేవలం ఒరిజినల్ తమిళ భాషలో మాత్రమే కాకుండా పలు డబ్బింగ్ వెర్షన్లలోనూ అందుబాటులోకి రానుంది.

తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా 'విశ్వనాథ్ అండ్ సన్స్'ను ప్రేక్షకులు వీక్షించవచ్చు. దీంతో ఈ సినిమా రీచ్ మరింత విస్తరించే అవకాశం ఉంది. ప్రత్యేకంగా తెలుగు ప్రేక్షకులకు కూడా సినిమా అందుబాటులోకి రానుండటంతో.. సూర్య అభిమానులతో పాటు వెంకీ అట్లూరి సినిమాలను ఇష్టపడే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది.'విశ్వనాథ్ అండ్ సన్స్'లో సూర్య, మమితా బైజు జోడీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యత ఇచ్చిన కథలో వీరి పాత్రలు కథనానికి అనుగుణంగా సాగుతాయని తెలుస్తోంది. ముఖ్యంగా సూర్య తన స్టార్ ఇమేజ్‌కు భిన్నంగా ఎమోషనల్ టచ్ ఉన్న పాత్రలో కనిపించడం సినిమాకు ప్రత్యేకతగా నిలిచిందనే టాక్ వినిపించింది. మరోవైపు మమితా బైజు కూడా తన పాత్రకు తగినట్లుగా నటించి ఆకట్టుకున్నట్లు ప్రేక్షకుల నుంచి స్పందన వచ్చింది.

# మణిరత్నం డైరెక్షన్‌లో కొత్త ప్రేమ కథ..


లుక్ అదిరిపోయింది..



లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి సినిమాలకు సౌత్ ఇండస్ట్రీలో ఏ స్థాయిలో క్రేజ్ ఉంటుందో చెప్పక్కర్లేదు. అయితే ఈ అమ్మడు పూర్తిగా బాలీవుడ్ పై ఫోకస్ చేసింది. ఇదివరకే అమీర్ ఖాన్ కొడుకుతో కలిసి బాలీవుడ్ తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ.. ఇప్పుడు మోస్ట అవైటెడ్ రామాయణం సినిమాలో నటిస్తుంది. నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకున్నాయి. మరోవైపు దక్షిణాదిలోనూ వరుస అవకాశాలు అందుకుంటుంది. తాజాగా ఆమె తన కొత్త సినిమాను అనౌన్స్ చేసింది. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఎలాంటి హడావిడి లేకుండా సెట్స్ మీదకు వెళ్లిన ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. అయితే కొన్ని రోజులుగా ఈ మూవీ గురించి ప్రచారం జరుగుతుండగా తాజాగా టైటిల్ అనౌన్స్ చేసింది చిత్రయూనిట్.

ఈ సినిమాకు ఇంజి వెల్లం అనే టైటిల్ ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా సినిమా నుంచి బ్యూటిఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. తాజాగా విడుదలైన టైటిల్ పోస్టర్ లో సాయి పల్లవి, విజయ్ సేతుపతి ఇద్దరూ వర్షంలో తడుస్తూ ఒకరికొకరు దగ్గరగా కనిపించారు. ఇక పోస్టర్ చూస్తుంటే ఎప్పటిలాగే మణిరత్నం మార్క్ లవ్ అండ్ రొమాంటిక్ డ్రామాగా రాబోతుందని తెలుస్తోంది. ఇందులో సేతుపతి క్లీన్ షేవ్ తో కనిపిస్తుండగా.. సాయి పల్లవి చిరునవ్వులు చిందిస్తున్నారు. ఇది కోల్‌కతా బ్యాక్ డ్రాప్ లో సాగే స్టోరీ అని ప్రచారం నడుస్తుంది. ఇదెలా ఉంటే ఇంజి వెల్లం అంటే అల్లం బెల్లం అని అర్థం. తెలుగులో టైటిల్ ఇదే ఫిక్స్ చేసేలా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుండగా.. వచ్చే ఏడాది జనవరిలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.

## కథన మాయాజాలాన్ని ఆవిష్కరించే 'స్క్రీన్‌ప్లే మాస్టర్ సుకుమార్'



మనిషి మెదడు తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి నిరంతరం కథలను ఆశ్రయిస్తుంది. సినిమా అనే అద్భుతమైన మాధ్యమం ద్వారా ప్రేక్షకుడి మెదడుతో ఆడుకునే మానసిక చదరంగాన్ని విశ్లేషిస్తూ వస్తున్న అరుదైన పుస్తకం 'స్క్రీన్‌ప్లే మాస్టర్ సుకుమార్'. డాక్టర్ ప్రవీణ్ యజ్జల రచించిన ఈ గ్రంథం, కేవలం దర్శకుడు సుకుమార్ సినిమాల కథల గురించి కాకుండా ఆ కథల వెనుక ఉన్న బలమైన పునాదులను, ఆయన స్క్రీన్ ప్లే నిర్మాణంలోని మేధస్సును అత్యంత లోతుగా ఆవిష్కరిస్తుంది. పాశ్చాత్య స్క్రీన్ ప్లే సిద్ధాంతకర్తలు రాబర్ట్ మెకీ, జాన్ ట్రూబీ వంటి వారి సూత్రాలను మన నేటివిటీకి, మట్టి వాసనకు సుకుమార్ ఎలా అద్భుతంగా అన్వయించారో ఈ పుస్తకం ఉదాహరణలతో చర్చిస్తుంది. ఆదర్శవంతమైన పాత్రలను కాకుండా, ఆత్మగౌరవ గాయాలున్న సహజమైన మనుషులను సృష్టించి వారి మానసిక సంఘర్షణ ద్వారా కథను నడిపించే సుకుమార్ శైలిని రచయిత ఇందులో అక్షరబద్ధం చేశారు. మేధోపరమైన చిక్కుముడులకు భావోద్వేగాలను జోడించి ఆయన చేసిన ప్రయోగాలు, పల్లెటూరి రాజకీయాలను ప్రపంచ స్థాయి కథన పద్ధతుల్లో మలిచిన తీరును ఈ పుస్తకం కళ్లకు కడుతుందన్నారు.

## సెన్సార్ పూర్తి చేసుకున్న సుమంత్ 'మహేంద్రగిరి వారాహి'.!




వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో సుమంత్ నటిస్తున్న తాజా చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యు/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది.

ఈ చిత్రంలో సుమంత్ సరసన మీనాక్షి గోస్వామి, ఐశ్వర్య రాజేష్ మరియు మాళవికా నాయర్ నటిస్తుండగా, వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అప్పా రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాగమయూరి ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బ్రిడ్జ్ ఫిలిప్స్ బ్యానర్‌లపై మధు కాలిపు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## చిరంజీవి 'కాకా'లో అనస్వర రాజన్..

ఎంబీబీఎస్ స్టూడెంట్‌గా ఫస్ట్ లుక్ అదిరింది!




మలయాళం ఇండస్ట్రీలో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక అనస్వర రాజన్ ఇప్పుడు తెలుగులో వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతున్న ఈ మలయాళీ బ్యూటీ.. తాజాగా మరో తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టాలీవుడ్‌లో ఆమె జోరు మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం అనస్వర రాజన్ చేతిలో ఉన్న ప్రాజెక్టుల్లో 'కాకా' మాత్రం ఆమె కెరీర్‌లోనే అత్యంత కీలకమైన చిత్రంగా నిలవనుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో అనస్వర ఓ కీలకమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్రపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది.

అనస్వర రాజన్ పుట్టినరోజు సందర్భంగా 'కాకా' చిత్రబృందం ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో అనస్వరను ఎంబీబీఎస్ విద్యార్థిని అమ్ములుగా పరిచయం చేశారు. చాలా సహజమైన, హోమ్లీ లుక్‌లో కనిపిస్తున్న ఆమె ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణ గ్లామర్ లుక్‌కు భిన్నంగా.. ఓ మెడికల్ స్టూడెంట్‌గా అనస్వరను చూపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె పాత్ర సినిమాకు కథాపరంగా ఎంత ముఖ్యమో పోస్టర్‌లోనే హింట్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా అనస్వర వెనుక భాగంలో నీడలా కనిపిస్తున్న చిరంజీవి పాత్ర.. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై ఆసక్తిని పెంచుతోంది.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...